For Private Circulation Only

సంచిక 4, సంపుట 1 జనవరి 2011

శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES ONE WORLD ONE HUMANITY 2011

# హాపీ న్యూ ఇయర్ 2011



2010వ సంవత్సరం అంతానికొచ్చేసరికి అభ్యాసులందరూ మాస్టర్ సమక్షంలో గడపటానికి విపరీతంగా వచ్చారు. సింహావలోకనం చేసుకుని, అంతులేని అవకాశాలతో నిండిన నూతన సంవత్సరాన్ని ఎదుర్కోవలసిన సమయం ఇది. ఆయన మనం యే విధంగా తయారవ్వాల్ని అనుకుంటున్నారో ఆ విధంగా తయారయ్యే మరో అవకాశం ఇది. ఆశ్రమం అంతా దీపాలతో అలంకరించబడింది, అభ్యాసులందరూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకునే అవకాశం.

మాస్టర్ ఎప్పటిలాగే త్వరగా నిద్రలేచి తయారైపోయి ఉన్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలపటానికి వచ్చిన అభ్యాసులను కలుస్తూనే ఉన్నారు. జనవరి 1, 2011 న ఉదయం సత్సంగుకు 7000 కు పైగా అభ్యాసులు సమావేశమయ్యారు. సోదరులు పి. ఆర్. కృష్ణ ఒక చిన్న ప్రసంగం చేసారు. ఆ తరువాత మాస్టర్, సంగీత విద్వాంసులైన సోదరుడు కుమరేష్–సోదరి జయంతి లను సత్కరించారు.

## దీపావళి ఉత్సవాలు

మాస్టర్ మనపాక్కంలో ఉన్నారు. సుమారు 1000 మంది అభ్యాసులు ఆయన సాన్నిధ్యంలో గడపటానికి వచ్చారు. నవంబరు 5 వ తేదీ దీపావళి అయ్యింది. ఈ పండుగను గొప్ప ఆనందోత్సాహాలతో ఆశ్రమంలో జరుపుకున్నారు. ఉదయం మాస్టర్ సత్సంగ్ నిర్వహించి అందరి హృదయాల్లో ప్రేమ జ్యోతులను పెలిగించారు.

నవంబరు 10 న మాస్టర్ మనపాక్కం ఆశ్రంలో సుమారు 15 వివాహాలు జరిపారు. చాలా సంతోషంతోను, ఆనందంతోనూ ఆయన ఆధ్యాత్మికంగా వివాహం చేసుకున్న జంటలకు ఒకరి చేతులు ఒకరు విడువరాదని సలహా యిచ్చారు.



## హైదరాబాదు

### 11 - 18 నవంబరు

హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉదయం నవంబరు 11న దిగగానే మాస్టర్ నేరుగా, 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాన్హా శాంతి వనం ప్రాజెక్ట్ జరుగుతున్న స్థలానికి పెళ్ళారు. కొంచెం అలసిపోయినట్లుగా ఉన్నా ఆయన ఉల్లాసంగా కనపడ్డారు. అక్కడ అందంగా చెట్టు చుట్టూ నిర్మించిన చిన్న మాస్టర్ కాటేజీలోకి పెళ్ళారు. ఎవరో ఈ ప్రదేశాన్ని పొగుడుతూ ఉంటే, ఇప్పుడు మీరు చూస్తున్నది కేవలం రాముడు ఉయ్యాల్లో ఉన్న దృశ్యం మాత్రమే అన్నారు, ముందు జరుగనున్న మహత్తర కర్యాన్ని సూచిస్తూ. ఆయన హైదరాబాదులోనే ఉంటున్న చిన్ననాటి స్నేహితుడైన శ్రీ డి. ఎస్. రావు గారితో మధ్యాహ్న భోజనం చేసారు. మాస్టర్ గారు తన స్నేహితునితో తన బనారస్ హిందూ యూనివర్శిటీ రోజులను గుర్తు చేసుకుంటూ మాట్లాడుకునే దృశ్యం చూసినవారికి చాలా ఆనందాన్ని కలిగించింది. రాత్రికి స్థానిక అభ్యాసి ఇంటికి పెళ్ళారు.

ఆ తరువాతి రోజున మాస్టర్ తూముకుంటకు వచ్చారు. అక్కడ అభ్యాసులు, పిల్లలు క్రమశిక్షణతో వరుసగా నిలబడి స్వాగతం పలికారు. మాస్టర్ సాయంకాలం అయిదు గంటలకు సత్సంగ్ నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ నలుమూలల నుండి సుమారు 5000 మంది అభ్యాసులు సమావేశమయ్యారు ఇక్కడ.

శనివారం నాడు పెందరాళే నిద్రలేచిపోయి బయట ఉయ్యాల్లో కూర్చున్నారు. ఉదయాన్నే అక్కడకు వచ్చిన అభ్యాసులకు విపరీతమైన ఆనందం కైలిగేలా. ఆ తరువాత ఆయన ధ్యాన మందిరానికి పెడుతూంటే ఒక చిన్న పిల్ల "మీకు రోజు బాగుండాలి మాస్టర్" అన్నది. దానికి మాస్టర్ గారు, "కాదు, నేను మీకు మంచి రోజు ఇవ్వడానికి వచ్చాను" అన్నారు. ఉదయం 9 గంటలకు సత్సంగ్ నిర్వహించిన తరువాత అభ్యాసులు ఆయనను పలకరిస్తూంటే, అభ్యాసుల ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని గురించి అడిగారు. వాళ్ళందరూ మంచి ఆధ్యాత్మిక ఆరోగ్యంతో ఉండాలి, దాన్ని నిలుపుకోటానికి అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలి అని అన్నారు.

మాస్టర్ ఆదివారం నాడు సుమారు 5500 మంది అభ్యాసులకు సత్సంగ్ నిర్వహించారు. ధ్యానమందిరం నుండి బయటకు వచ్చిన తరువాత ఈ మధ్య అనారోగ్యంతో బాధపడిన ఒక వృద్ధ అభ్యాసిని పలుకరించారు. ఆయనలో నుండి ఊరుతున్న ప్రేమ, ఇతరులను గురించి ఆలోచించే తీరును చూస్తే చాలా కదిలించేలా ఉండింది. మనం వృద్ధులం అవుతున్నకొద్దీ వ్యక్తిగత క్రమశిక్షణ ఎంత





శ్రీ రామ చంద్ర మిషన్®

ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్





ఎక్కువగా అవసరం అవుతుందో వివరణనిచ్చారు.

ఎందరో తల్లులూ, తల్లులు కాబోయేవారూ, మాస్టర్ ఆశీర్వాదాల కోసం వరుసగా నిలబడ్డారు. వారిలో ఒకరితో, "మంచి ఆరోగ్యకరమైన సహజ మార్గ శిశువును ఈ ప్రపంచంలోకి తీసుకురా. తెచ్చిన తరువాత ఆ శిశువు నీది అని అనవద్దు. ఆ శిశువు సహజ మార్గానికి చెందుతుందని గుర్తుంచుకో" అని అన్నారు.

ఆ తరువాత మాస్టర్ పిల్లల దినోత్సవం సందర్భం కావడం వల్ల, ఓపికగా ఆయన రాక కోసం నిరీక్షిస్తున్న పిల్లలతో గడిపారు. వాళ్ళతో ఇలా అన్నారు, "మీరెప్పటికీ సహజ మార్గ పిల్లలే అని గుర్తుంచుకోండి. అందరినీ ప్రేమించండి. ప్రేమతో పెరగండి. మీ తల్లిదండ్రులూ, పెద్దలూ చెప్పింది వినండి. మీ అందరికీ బాబూజీ ఆశీర్వాదాలు."

నవంబరు 15, సోమవారం మాస్టర్ ఒక అభ్యాసి కంపెనీ ప్రాంగణంలో సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాత దోమల్ గుడా ఆశ్రమానికి బయల్దేరారు. అక్కడ లోపలికి ప్రవేశిస్తూ గుమ్మం వద్దనే ఉన్న 1967లో తీసిన ఆశ్రమ ప్రారంభోత్సవ ఫొటో వంక చూస్తూ కాస్సేపు ఆగారు 500 అభ్యాసులకు సత్సంగ్ నిర్వహించారు.

నగరానికి ఉత్తర భాగంలో జోనల్ ఆశ్రమం, దక్షిణ భాగాన కాన్హా శాంతి వనం స్థలం, మధ్యలో దోమల్ గుడా ఆశ్రమం, దీన్ని మాస్టర్ భవిష్యత్తులో వచ్చినప్పుడు విశ్రాంతి స్థలంగా వినియోగించుకోవచ్చు. మాస్టర్ చమత్కరిస్తూ, జొనల్ ఆశ్రమం ఉత్తర కైలాష్ అనీ, కాన్హా శాంతి వనం దక్షిణ కైలాష్ అనీ, దోమల్ గుడా మధ్య కైలాష్ అని అభివర్ణించారు.

కాన్హా ప్రాజెక్టు కోసం పనిచేస్తున్న టీమ్ తో కొన్ని ప్రణాళికలు చర్చించారు. ఆయన చూసిన మొట్టమొదటి ప్రణాళికే ఆయన ఆలోచనకు తగ్గట్టుగా ఉండటం చూసి చాలా ఆనందించారు. "చూడండి, ప్రకృతి యే విధంగా ఉన్నత ప్రయోజనం కోసం అనుకూలిస్తూ పనిచేస్తుందో" అన్నారు. మాస్టర్ ఆ తరువాత తూముకుంట ఆశ్రమానికి బయల్దేరి అక్కడికి 4 గంటలకల్లా చేరుకున్నారు.

16వ తారిఖున మధ్యాహ్నం వాతావరణంలో మబ్బులు కమ్ముకుని కొంచెం చిలకరి జల్లు పడింది. మాస్టర్ ఉయ్యాల్లో కూర్చొని క్యాంటీన్ లో ఏమున్నాయని అడిగారు. వెంటనే కొంత మంది అభ్యాసులు వెళ్ళి కొన్ని పకోడీలు తీసుకొచ్చారు, వాటిని మాస్టర్ రుచి చూసారు, ఆ తరువాత అక్కడ గేటు వద్ద వర్షంలో నిలబడి ఉన్న అభ్యాసులందరికీ పంచమన్నారు.

సాయంకాలం మాస్టరును కలిసేందుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అభ్యాసుల సమూహం వచ్చింది. మాస్టర్ వాళ్ళని కలిసి ఆనందించారు. వాళ్ళతో ఇలా , "ఆకాశంలో ఎగరటం అలవాటైన వారు క్రింద కూర్చోగలరా?" అని అడిగారు. ఆ తరువాత కాటేజీ లో ఒక సిట్టింగ్ యిచ్చి పంపించారు.

17 వ తేదీ "బక్రీద్" మూలాన శెలవు దినం కావడం వల్ల అభ్యాసుల సంఖ్య పెరిగింది. మాస్టర్ ఉదయం 9 గంటలకు సత్సంగ్ నిర్వహించారు. ఆ తరువాత ఒక హైదరాబాదు జంటకు నిశ్చితార్థం జరిపారు. సోదరులు చక్రపాణి గారు మన సాధనలో "పోనివ్వాల్సిన" వైఖరిని గురించి అద్భుతమైన ప్రసంగాన్ని చేసారు. మనకుండవలసిన ధర్మకర్త వైఖరిని కూడా వివరించారు.

సాయంకాలం సత్సంగ్ తరువాత సోదరి సౌమ్య చిల్డ్రన్స్ కేంద్రానికి సంబంధించిన తన చిన్నారి శిష్యగణంతో ఒక నృత్య ప్రదర్శనను యిచ్చింది. దీన్ని మాస్టర్ తన కాటేజీలోనే కూర్చుని చూసారు.

18 వ తేదీన మాస్టర్ తీరిక లేకుండా జనాన్ని కలుస్తూ, సిట్టింగులిస్తూ, కంప్యూటర్ మీద పనిచేస్తూ ఉన్నారు. ఆయనకు చాలా తీవ్రమైన తలనొప్పిగా ఉన్నా తన పనిని కొనసాగిస్తూనే ఉన్నారు. వారు చెన్నైకి మధ్యాహ్నం 2.30గంటలకు బయల్దేరారు.

## ఏషియా సెమినార్

నవంబరు 29 నుండి డిశంబరు 3 వరకూ, చైనా నుమ్డి, హాంగ్ కాంగ్, ఇండోనేషియా, జపాన్, కొరియా, మకావ్, నేపాల్, ఫిల్లిప్పీన్స్, శ్రీలంక, టైవాన్, థాయిలాండ్, వియత్నామ్ నుండి సుమారు 250 మంది అభ్యాసులతో ఏషియన్ సెమినార్ జరిగింది. సోదరులు పి. ఆర్, కృష్ణ, సోదరులూ చక్రపాణి, సోదరి సీమతి, సోదరులు ఎన్. ప్రకాష్ ప్రసంగించారు. నవంబరు 28న సత్సంగ్ తరువాత మాస్టర్ ఏషియాలో (భారత దేశంలో గాక) మొట్టమొదటి ఆశ్రమం మలేషియాలో వచ్చినట్లు ప్రకటించారు.

ఆయన చేసిన ప్రారంభోత్సవ ప్రసంగంలో మాస్టర్ శౌశీల్య నిర్మాణం గురించి మాట్లాడుతూ ఇలా అన్నారు, "బాబూజీ అన్నారు – లోపలున్నదేదైనా నేను మార్చగలను, ఉన్నతొన్నతమైన స్థితికి తీసుకురాగలను, అత్యంత వైభవోపేతంగా చెయ్యగలను, అద్భుతంగా వెలిగిపోయేలా, సామర్ధ్యంతోనూ, ప్రేమతోనూ నిండే విధంగా చెయ్యగలను. బయట–ప్రపంచంతో వ్యవహరించటం అనేది మీ సమస్య. మీ కు మనుషులకు మాత్రమే ఉండే సంకల్ప బలం ఉంది, తెలివి ఉంది... ఆయన చెప్పినదే వినండి, ఎక్కడ చూసినా ఆయన్నే చూడండి, ఏంచేసినా ఆయన చెప్పిందే చెయ్యండి; ఎప్పుడూ ఆయనను చూడటం మానేయకండి.

ఆయన్ని అనుసరించండి. అప్పుడు తెలియకుండా తల్లి వళ్ళో ఉన్న పాపలా ఆమె అక్కడికి వెళ్ళినప్పుడు మీరు కూడా చేరుకుంటారు."







మాస్టర్ అభ్యాసులతో కొంత సమయాన్ని గడిపారు. మొదటి రోజున క్రొత్త అభ్యాసులను అహ్వానించారు. చైనా అభ్యాసులకు చాలా ప్రశ్నలతో వచ్చారు, మాస్టర్ వారికి ఓపికగా సమాధానాలిచ్చారు. ఒకరు అనువాదకులుగా కూడా ఉన్నారు. ఒక్కోసారి అనువాదకుడు ఇంకా అనువదించక మునుపే మాస్టర్ సమాధానాలిచ్చేసేవారు. ఇంగ్లీషు రాకుండా కేవలం చైనా భాష వచ్చిన అభ్యాసులే అర్థమైనట్లుగా తలూపటం ఆశ్చర్యం!

ఒక అభ్యాసి చైనాలో సాధన చెయ్యడం ఎలా అని ప్రశ్నించాడు ఎందుకంటే అక్కడ సహజ మార్గాన్ని స్వీకరించేవారెవరూ లేరు కదా అన్నాడు. ఎవరొకరు ఆదర్శంగా ఉండవలసిన అవసరం ఉండీ జనాన్ని ఆకర్షించాలనీ, దీనిలో చింతించవలసిన అవసరం గాని భయపడవలసిన అవసరం గాను లేదని సమాధానమిచ్చారు.

వివిధ దేశాలకు సంబంధించిన 58 ప్రిఫెక్టులను కలిసి, ప్రిఫెక్ట్ పనికి సంబంధించిన చాలా సాధారణమైన అని ఉన్నతొన్నతమైన అద్భుతంగా ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. అయన తన కార్యాలయంలోనే ఉండి అభ్యాసులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.

బాబూజీ మలేషియా, సింగపూర్ పర్యటన, మాస్టర్ పర్యటించిన సింగపూర్, మలేషియా, జపాన్, చైనా 20 నిమిషాల చలనచిత్రాన్ని ప్రదర్శించడం జరిగింది. అటువంటి చలనచిత్రాన్ని ప్రతీ ప్రదేశం వారిక చూపించాలని మాస్టర్ కోరారు.

డిశంబరు 3 వ తేదీ ఉదయం మాస్టర్ సత్సంగ్ నిర్వహించారు, తరువాత ముగింపు ప్రసంగం చేసారు. నేర్చుకునేందుకు చాలా అవకాశాలు కనిపించాయి ఈ కార్యక్రమాల్లో, ఫ్రెంచ్–చైనా దేశాల భావాలు పంచుకునే కార్యక్రమం నుండి, గత కొన్ని సంవత్సరాలుగా ప్రతీ కేంద్రమూ యే విధంగా పనిచేసారన్న సమాచారాన్ని అందజేయడం. ఎన్నో నూతన భావాలతో, హృదయాల నిండా ప్రేమ నింపుకుని వినూత్నమైన ఉత్సాహంతో ప్రతీ అభ్యాసీ ఈ సెమినార్ నుండి, మిషన్ కు మరింత సేవ చెయ్యాలన్న సంకల్పంతొ తమ తమ దేశాలకు వెళ్ళారు.

## వరదల భయం



వివరీతమైనవర్షాల వల్ల మనపాక్కంలోని లోతట్టు ప్రాంతాల్లో, మొగలివాక్కం, గౌరీనగర్ ప్రాంతాల్లో వరదల భయం ఉండింది. ఆశ్రమం చుట్టూ నివసించే కొందరి అభ్యాసుల ఇళ్ళల్లో నీళ్ళు లోపలికొచ్చేసాయి. మాస్టర్ ఆశ్రమంలో ఉన్న అభ్యాసులందరినీ ఖాళీ చేసెయ్యమన్నారు, ఇక బయట నుండి వచ్చే అభ్యాసులను మనపాక్కం ఆశ్రమానికి వచ్చేందుకు చేసుకున్న తమ ప్రయాణాలను రద్దు చేసుకోమని అభ్యర్థించారు. వర్షాలు తగ్గే వరకూ, వరద భయం పోయే వరకూ ఆశ్రమం మూసి వెయ్యబడింది. ఈ విపత్తులో ఆయన ప్రేమ అభ్యాసుల పట్ల వారికున్న ఆరాటం ప్రస్ఫుటంగా కనిపించాయి.

## యూరోపియన్ సెమినార్ (డిశంబరి 18–23 వరకూ)

మంచు తుఫాన్ల వల్ల చాలా ప్రధానమైన విమానాశ్రయాలు మూసివేసినా కూడా 1200 మంది అభ్యాసుల కంటే ఎక్కువగా మనపాక్కం ఆశ్రమాన్ని చేరుకున్నారు.



ఈ సెమినార్లో పాల్గొనటానికి వచ్చిన అభ్యాసులను మానవాళి యొక్క భవిష్యత్తు మార్చాలంటే, తమను తాము ఎదుర్కొనే ధైర్యాన్ని పెంపొందించుకోమని అహ్వానించి ఈ సెమినార్ కు మాస్టర్ ఒక ఒరవడిని సృష్టించారు: "ఇతరులతో అనవసరమైన విషయాలు మాట్లాడటంలో వ్యర్థం గాకుండగా, ఈ సెమినార్ మీకు చాలా గంభీరమైన సమయాన్ని యివ్వాలి. మీరు ఏకాంతంగా కూర్చొని, నిజాయితీగా, లోతుగా, సింహావలోకనం చేసుకుని, మీ హృదయం నుండి వచ్చిన సమాధానాన్ని అంగీకరించటానికి సిద్ధపడేలా ఉండటానికి ఈ సమయాన్ని వినియోగించండి."



మాస్టర్ యిచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాన్ని వెంటనే సవరించటం జరిగింది. ఎక్కువగా ఆత్మావలోకన క్షణాలే ప్రధానంగా ఉండే విధంగా మూల కార్యక్రమాన్ని ప్రతిపాదించారు. ఈ నిశ్శబ్దంగా ఆత్మావలోకనం చేసే క్షణాలు గాక ప్రతి రోజూ మూడు సత్సంగ్ లను చేర్చారు. మాస్టర్ కొంతమంది వక్తలనే ఎన్నిక చేసి వారే స్వయంగా సూచించిన విషయాలపై ప్రసంగాలను ఏర్పాటు చేసారు: సోదరులు బి. ఆర్. చక్రపాణి – "జీవితం అనే మహాసముద్రం" ; సోదరులు పి. ఆర్. కృష్ణ – "మాస్టరు, నేను"; సోదరులు కె.ఎస్. బాలసుబ్రహ్మణ్యన్ – "గురువు – శిష్యుడు"; సోదరులు కమలేష్ పటేల్ – "నిజమైన సాధన" పై ప్రసంగించారు.




మాస్టర్ ప్రత్యక్షంగా ఈ కార్యక్రమాలను వీక్షించకపోయినా, ఇవన్నీ ఆయన కార్యాలయంలో నుండి ప్రత్యక్ష ప్రసారంలో చూసారు. ఈ సెమినార్ సాంతమూ కూడా చాలా బాగా గడిచిందనీ, లాంఛనంగా జరిగిన కార్యక్రమాలు గాని, మాస్టర్ కాటేజీ లో జరిగిన సమావేశాలు గాని చాలా బాగా జరిగాయని మాస్టర్ తన ఆనందాన్ని వ్యక్తం చేసారు. వారు ఈ సెమినార్ లో చాలా విస్తృతంగా గంభీరమైన విషయాలపై తనదైన నిరుపమానమైన శైలిలో ప్రసంగించారు, గృహస్థ జీవనం–కామం వంటి సామాజికంగా చర్చించటానికి సంకోచించే సవాళ్ళను కూడా సాహసోపేతంగా ప్రసంగించారు.

యూరోపులో మొట్టమొదటి క్రెస్ట్ ను బెర్లిన్ ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నట్లు మాస్టర్ ప్రకటన చేసారు. ఇందులో మొట్టమొదటొ కార్యక్రమం యువకులకు నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమానికి మాస్టర్ ప్రతిపాదించిన విషయం –"మనిషి అంటే ఏమిటి, ఎవరు?" ఇది స్ప్రింగ్ 2011 లో జరుగుతుంది. రాడ్స్ సొమ్మె, డెన్మార్క్ లో మనకున్న ఆశ్రమంలో ఒక రిట్రీట్ సెంటరు కూడా ప్రారంభిస్తున్నట్లు మాస్టర్ ప్రకటించారు. మాస్టర్ తన ముగింపు ఉపన్యాసంలో సెమినార్ లో పాల్గొన్నవారికి తమలో "జీవితంలోని ఆనందాన్ని" (ఫ్రెంచి భాషలో అన్నట్లుగా – "జాయ్ డి విప్రే") నింపుకోమని పిలుపునిచ్చారు. ఈ స్థితితో వారు తమ ఇళ్ళకు వెళ్ళేలా, యూరోపు ఇక భారతదేశంలో ఒక భాగమే అన్నట్లుగా ఉన్న స్థితిని కలిగించి వారికి వీడ్కోలు పలికారు.

# క్రొత్త ప్రచురణలు




మెసేజెస్ యూనివర్సల్ హార్డ్ బౌండ్




మెసేజెస్ యూనివర్సల్




హార్ట్ స్పీక్ 2005 తమిళం




హార్ట్ స్పీక్2006 తెలుగు




అవేకన్ అవర్ కాన్షియస్నెస్
డి.వి.డి. ఇంగ్లీష్




ఎ సెలిబ్రేషన్ హార్ట్స్ ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇట్స్ గ్రాటిట్యూడ్
డి.వి.డి ఇంగ్లిష్




అవేకన్ టు ట్రూత్
డి.వి.డి ఇంగ్లిషు

వీటన్నింటికీ ఇంగ్లీష్, ఫ్రెంచ్, స్పానిష్, జర్మన్, ఇటాలియన్, రష్యన్, తమిళ్, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో సబ్ – టైటిల్స్ అందించబడతాయి.

# ప్రకటనలు

## క్రెస్ట్ – బెర్లిన్, జర్మని

జర్మనిలోని బెర్లిన్ లో గురుదేవులు సహజమార్గ స్పిరిట్యువాలిటీ ఫౌండేషన్ కు చెందిన భవన సముదాయాన్ని, సెంటర్ ఫర్ రిసెర్చ్, ఎడ్యుకేషన్, సాధన అండ్ ట్రైనింగ్ ( క్రెస్ట్ )గా తీర్చిదిద్దారు. ఈ క్రెస్ట్ కు డైరెక్టరుగా సోదరులు క్రిష్టియన్ మెకిటాన్జ్ ను నియమించారు.

## సత్కోల్ దరఖాస్తులు శీతాకాలం 2011 బ్యాచ్ లకు

http://www.sahajmarg.org/smww/satkhol/application-guidelines నందు జనవరి – మార్చి సత్కోల్ ధరఖాస్తులు లభిస్తున్నాయి. ధరఖాస్తు నింపే ముందు దానికి సంబంధించిన మార్గదర్శకాలను తప్పక చదవండి.

ఇంటర్నెట్ అందుబాటులో లేనివారు మీ ప్రిసెప్టర్, సెంటర్ ఇంచార్జి, జోనల్ ఇంచార్జ్ ల సహాయాన్ని తీసుకోగలరు. మీ సందేహాలకు సత్కోల్ ఎడ్మిన్ ఆఫీసు – 044-22521099 లేదా 044-4217111.ext.218 నందు సంప్రదించండి.

# గతంలోకి ....



## మద్రాసులో జరిగిన బాబూజీ 85వ జన్మదిన వేడుకలు, 1984

బాబూజీ మహా సమాధి తర్వాత జరుపుకున్న మొట్టమొదటి వేడుకలకు భారతదేశపు నలుమూలల నుండి, ఇతర దేశాల నుండి దాదాపు 3500 పైచిలుకు అభ్యాసీలు హాజరయ్యారు. ఈ వేడుక చెన్నైలోని, వాడపళనిలో ఉన్న విజయ–శేష్ మహల్ లో జరిగాయి. అభ్యాసీలందరికీ అక్కడే దగ్గరలోని ఫంక్షన్ హాల్లో వసతి ఏర్పాటుచేయబడింది. రాకపోకల రవాణా సౌకర్యం కూడా కల్పించబడింది. ఈ వేడుకలు ఏప్రిల్ 29 న మొదలై, మే 1 న ముగిసాయి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సత్సంగాలు మాస్టర్ గారే స్వయంగా నిర్వహించారు. ప్రతి పనిలోనూ ఆయన ఎంతగానో లీనమయ్యారు. ఆయన భార్య సో. సులోచన వారికి అన్ని విధాలుగా సహకరించారు. ఆయన దయ వలన వాతావరణం అంతా ఆయన కృపతోను, ఆనందంతోను, ప్రేమతోను, సౌభాతృత్వంతోను నిండిపోయింది. గురుదేవుల తండ్రి గారు సి. ఎ. రాజగోపాలాచారి గారు కూడా వేడుకలలో పూర్తిగా పాలుపంచుకున్నారు. బాబూజీ సందేశాలతో కూడిన చిన్న పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించడం జరిగింది.

'ముందున్న కార్యం' అనే అంశంపై గురుదేవులు సందేశం ఇచ్చారు. అందులో బాబూజీ మనందరం ఏమవ్వాలని కలగన్నారో, వారు మనకి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరడం ద్వారా ఆ కలని నిజం చేయవలసిన బాధ్యత మనపై ఏ విధంగా ఉందో ఆ సందేశంలో వివరించారు. అలాంటి కలను ఏవిధంగా, ఎందుకు నిజం చేయాలో, మిషన్ చరిత్రలోనే ఒక ముఖ్య సందేశంగా చెప్పుకోదగిన ఆ సందేశంలో తెలియచేసారు. ఎందుకంటే అది "ఆయన సంకల్పం" కనుక. అనివార్యమైన మార్పు మన హృదయంలో 'ఆశ'గా ప్రతిబింబించి, ఆయన మనమేం అవ్వాలని అనుకుంటున్నారో, అలా తయారయ్యే హామీ యిస్తుంది. ఈ ఆధ్యాత్మిక వారసత్వం మనకు అందచేసినది రాబోయే వేలవేల సంవత్సరాల వరకూ మానవాళి ఆధ్యాత్మిక అవసరాలను తీర్చటానికి. ఇది చాలా పవిత్రమైన బాధ్యత. జాగ్రత్తగా స్వీకరించి ప్రపంచంలోని అందరికీ ఒక తరం నుండి మరో తరానికి అందించవలసిన బాధ్యత, పవిత్రతను కాపాడవలసిన బాధ్యత, సేవలను అందించవలసిన ధర్మం మనపై ఉంది. చివరిగా ఆయన –' లేవండి, మేల్కోండి, గురుదేవునికి తృప్తి కలిగేవిధంగా మనకు ఇచ్చిన దైవికమైన బాధ్యతను నెరవేర్చేవరకు విశ్రాంతి పొందకండి" – అని పిలుపునిచ్చారు.

(2007 జులై 24 న, "హి మార్చెస్ ఆన్ "అనే ప్రత్యేక సంచికలో నుండి గ్రహించబడిన కొన్ని పేరాలు)

# నూతన కాంతి కేంద్రాలు

## ఉడుమల్ పేట్



ఉడుమల్ పేట్ సెంటరు ఏప్రిల్ 1990 లో స్థాపించబడింది. ఇప్పుడు ముగ్గురు ప్రశిక్షకులు, నూటయాభై మంది అభ్యాసీలు ఉన్నారు. ఈ ఊళ్ళో ఆశ్రమం ' రాజాపూర్ ' అనే ప్రశాంతమైన ప్రదేశంలో నెలకొల్పబడింది. దానికి ' శాంతి ఆశ్రమం ' అని గురుదేవులు పేరు పెట్టారు. ఇది నగరం నడిబొడ్డు నుండి ఆరు కి.మీ.ల దూరంలో ఉంది.

ఇక్కడ గత సంవత్సరంలో ఆశ్రమం రిజిష్టర్ చేయబడింది. అందులో మాస్టర్ గారి కార్యాలయం ప్రారంభించబడింది. ఐదెకరాల స్థలం ఆశ్రమం కోసం కేటాయించబడింది.

డిసెంబర్ 5, 2010న, 75 మంది అభ్యాసీలకు, సో. బి.యన్. ప్రకాష్ గారిచే మొదటి సత్సంగ్ నిర్వహింపబడింది. 60 x 40 అడుగులున్న ప్రార్థనా మందిరంలో దాదాపు 300 మంది కూర్చుని ధ్యానం చేసుకోవచ్చు.

## డిండిగల్



1991, మార్చిలో ఈ సెంటర్ ను ప్రారంభించారు. మొదట్లో సత్సంగ్ ఒక అభ్యాసీ సోదరి ఇంట్లో జరిగేది. అభ్యాసులు పెరుగుతున్న దృష్ట్యా, సత్సంగ్ అమలాదేవి ఆసుపత్రికి మార్చబడింది.

'వాతాపరి' అనే ప్రాంతంలో రెండు సం.ల క్రిందట స్థలం సేకరించబడింది. అది నగరానికి పదిహేను కి.మీ.ల దూరంలో ఉంది. వాతాపరిలో అనేక మల్లెతోటలు, కొబ్బరిచెట్లు ఉన్నాయి. తమిళనాడులోని అందమైన హిల్ స్టేషన్ అయిన కోడైకెనాల్ కి వెళ్ళే దారిలో, వాతలకుండు రోడ్ పై ఈ ఆశ్రమం ఉంది.

తొలుత సత్సంగ్ తాత్కాలికంగా నిర్మింపబడిన పాకలలో రెండు సం.లు జరిగింది. ఇప్పుడు ధ్యాన మందిరం నిర్మించబడింది. ధ్యానమందిరం 60 x 40 అడుగుల విస్తీర్ణం ఉండి, 300 మందికి సరిపోతుంది. 2010 డిసెంబర్ 5 నుండి ఇందులో సత్సంగ్ నిర్వహించుకోడానికి గురుదేవులు అనుగ్రహించారు. మొదటి సత్సంగ్ సో. విశ్వనాథరావు గారు నిర్వహించారు. దానికి 50 మంది అభ్యాసీలు హాజరయ్యారు. అదేరోజు మధ్యాహ్నం ఒంటి గంటకు సో. యన్. ప్రకాష్ గారు మరో సత్సంగ్ నిర్వహించారు. ఆ రోజు నెలలో మొదటి ఆదివారం అయినందున, అన్ని మొదటి ఆదివారాలలాగే పూర్తి రోజు ఫంక్షన్ జరుపుకున్నారు. ' 'Heart Speak ' అనే అంశం పై, తమ హృదయంలోని భావాలను చాలామంది అభ్యాసీలు అందరితో పంచుకున్నారు. అది ఒక పవిత్రమైన ప్రారంభం, సద్వినియోగమైన పూర్తి రోజు కార్యక్రమం.

## తిరువన్నామలై, తమిళనాడు



చెన్నైకి 150 కి.మీల దూరంలో ఉన్న తిరువన్నామలైలో మరో కాంతి కేంద్రం ప్రారంభింపబడింది. కన్నమంగళం నుండి అప్పుడప్పుడూ వచ్చే సో. వేలు అనే ప్రశిక్షకునిచే ఆ కేంద్రం ప్రారంభించబడింది. అప్పటినుండి నత్తనడక నడిచేది. గురుదేవుల నుండి ధ్యానమందిర నిర్మాణానికి అనుమతి రాగానే వెంటనే ఆ పని పూర్తయ్యింది.

నవంబర్ 14 వ తేదీన ఆ ధ్యానమందిరం ప్రారంభించబడింది. జోనల్ ఇంచార్జి (ఉత్తరం ) సో. యస్. ప్రకాష్, మరియు చుట్టుపక్కల నుండి అనేకమంది అభ్యాసీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కొండల అందాలు కనబడుతూ, పవిత్రమైన వాతావరణం ఆ ధ్యానమందిరంలో మనకు కనబడుతుంది.

సో. షణ్ముగన్, సో. ప్రకాష్, సో. లక్ష్మీనారాయణ, సో. తిరునవుక్కరసు ప్రసంగించారు. సో. శ్రీరామన్ ముగింపు ఉపన్యాసం చేశారు.

## ఆశ్రమ ప్రాజెక్ట్ – గుల్బర్గా

గుల్బర్గాలో ఆశ్రమానికీ, అభ్యాసీల నివాసానికి 34 ఎకరాల స్థలం కొన్నారు. నవంబర్ 16 వ తేదీన గురుదేవులు లే అవుట్ కు అనుమతించారు. ' బాబూజీ మెమోరియల్ ఆశ్రమం – గుల్బర్గా ' అని ఆశ్రమానికి నామకరణం చేశారు. ప్రస్తుత ఆశ్రమం నుండి, ఈ ప్రదేశం 7.5 కి.మీల దూరంలో ఉంది.

## ఇండోర్ – ఆశ్రమ స్థలం



30 ఎకరాల పెద్ద ప్రాజెక్టును ఇండోర్ సెంటర్ కు గురుదేవులు అనుగ్రహించారు. ప్రస్తుత ఆశ్రమానికి 12 కి.మీల దూరంలో ఈ స్థలం ఉంది. ఆ క్రొత్త ఆశ్రమంలో నవంబర్ 14 వ తేదీన పూర్తిరోజు ఫంక్షన్ నిర్వహించారు. సుమారు 600 మంది అభ్యాసీ సోదరీ, సోదరులు హాజరయ్యారు.

## పర్లాకెముండి, ఒరిస్సా – క్రొత్త కేంద్రం

2010 ,నవంబరులో ఒరిస్సాలోని, గజపతి జిల్లాలో, పర్లాకెముండి లో మరో క్రొత్త కేంద్రం ప్రారంభించబడింది. పర్లాకెముండి గతంలో 5 కి.మీల మేర విస్తరించిన ఒక మహారాజా సంస్థానం.

రెండు దఫాలుగా 19 మంది క్రొత్తవారు అభ్యాసులయ్యారు. ఇక్కడ ప్రస్తుతానికి ప్రశిక్షకులు లేనందున సమీప కేంద్రం నుండి ప్రిసెప్టర్ రావడం జరుగుతోంది. ఇక్కడి కార్యక్రమాలన్నింటినీ సో. సంతోష్ సాహు పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఫోన్ నెంబరు : 09937080707 ఇది ఒరిస్సాలోని 20 వ కేంద్రం.

## హసన్ సెంటర్ – పదవ వార్షికోత్సవం

హసన్ లో శ్రీరామచంద్రా మిషన్ సెంటరు ప్రారంభించి పది సం.లు అయిన సందర్భంగా ఒక పూర్తిరోజు ఫంక్షన్ నిర్వహించబడింది. దగ్గరలో ఉన్న చిక్ మంగుళూర్, తిప్తూర్, బెంగుళూరు, మైసూర్ ల నుండి అభ్యాసులను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది.

కార్యక్రమం ఉదయపు సత్సంగంతో ప్రారంభమైనది. 'అభ్యాసి పాత్ర', 'దశనియమాలు', 'సహజమార్గ పద్ధతి – దాని సరళత్వం ', 'సహజమార్గ సాధనలో– మౌలికాంశాలు' అనే వాటిపై ప్రసంగాలివ్వబడ్డాయి. భోజనానంతరం జరిగిన ప్రశ్న–జవాబు కార్యక్రమం ద్వారా అభ్యాసీలకు తమ సాధనలో గల సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. అభ్యాసీల కోసం మాస్టర్ గారు పడే శ్రమని, ఆయన చేస్తున్న త్యాగాన్ని వక్తలు వివరించారు. సాయంత్రం సత్సంగ్ తో కార్యక్రమం ముగిసింది.

# హోమ్ గాదరింగ్స్

## థేణి జిల్లా – తమిళనాడు 2010



అక్టోబరు 23 న, బోడినాయకునూర్, కుంబంలలో ఇళ్ళలో–సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. సో. ఆర్. సుందరం, సోదరి. శుభశ్రీ శ్రీనివాసన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి, తమిళనాడు ( దక్షిణం ) జోనల్ ఇంచార్జి సో. విశ్వనాథరావు గారు హాజరయ్యారు. బోడినాయకనూర్లో కొంతకాలంగా సాధన మానేసిన అభ్యాసీలు తిరిగి సాధన కొనసాగించాలి అన్న దీక్షతో ఈ సమావేశానికి హాజరవ్వడం జరిగింది. ఇది ఎంతో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది.

కుంబంలో మున్నార్ హిల్స్ దగ్గరున్న ఒక సోదరుని ఇంట్లో, 40మంది కలవడం జరిగింది. సో. సుందరం మన సంస్థ గురించి వారికి వివరించారు.

## హైదరాబాద్

వివిధ ఉపకేంద్రాల్లో ఈ హోమ్ గాదరింగ్స్ వారానికోసారి గాని, నెలకొకసారి గాని జరుగుతున్నాయి. ఇవి ప్రస్తుతం సాధన చేస్తున్నవారికి, సాధన ప్రారంభించాలనుకున్నవారికీ కూడా నిర్దేశించబడ్డాయి. ప్రస్తుత సాధకులు తమ సాధన పట్ల మరింత శ్రద్ధ పెట్టడానికి ఇవి ఉపకరిస్తున్నాయి. వాళ్ళు ఒకరినొకరు తెలుసుకుని, సంస్థలోని మూడు 'M' ల ప్రాముఖ్యతని తెలుసుకోవడం, అందరం ఒకే కుటుంబీకులం అనే భావం వృద్ధి చెందేలా చేయడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం.

ఇరుగుపొరుగు వారు, స్నేహితులు, ఆధ్యాత్మికత పట్ల ఆసక్తిగల వారిని, ఇటువంటి సమావేశాలకు ఆహ్వానించడం ద్వారా, వారికి సహజమార్గాన్ని పరిచయం చేయగలుగుతాము. ఇవి ఎటువంటి భేషజాలు లేకుండా ఉంటాయి కనుక, అందరూ పాల్గొని, తమ తమ అభిప్రాయాలు తెలియచేసే వీలుంటుంది.

హైదరాబాదులోని మల్కాజ్ గిరిలో సుమారు 30 మంది అభ్యాసులు ప్రతి శనివారం, గతకొన్ని వారాలుగా కలుసుకుంటూ, సాధనలోని కొన్ని విషయాలను చర్చించుకుంటున్నారు. దీనివలన, ప్రతి అభ్యాసీ తన అభిప్రాయాలు ఇతరులతో పంచుకుంటూ, మరింత శ్రద్ధగా తమ సాధనని కొనసాగించడానికి ఇవి ఉపయోగపడుతున్నాయని గ్రహించడమైనది.

## అంగుల్ – ఒరిస్సాలో కుటుంబ సమావేశం

సహజమార్గ అభ్యాసీ కుటుంబాల మధ్య సంబంధాలు మరింతగా మెరుగుపరచాలనే ఉద్దేశంతో డిసెంబర్ 9, 2010 న, అంగుల్ కేంద్రం ఒక కుటుంబ సమావేశం నిర్వహించింది. ఎలాంటి హడావుడీ లేకుండా జరిగిన ఈ కార్యక్రమంలో, ఆధ్యాత్మికత గురించి మరింత శ్రద్ధ పెట్టడం జరిగింది. ఇందులో పాల్గొన్న వాళ్ళు తమ ఆలోచనలని, అనుభవాలని, సలహాలని ఇతరులతో పంచుకున్నారు. తమ ప్రగతిని మరింత వేగవంతం చేసుకోడానికి ఇటువంటివి ఉపకరిస్తాయి. దాని వలన ఇకముందు ప్రణాళికలు ఎలా ఉండాలి, ఇంకా ఇందులో శ్రద్ధతో పాలుపంచుకోవచ్చు అనే విషయాలు ఆలోచించుకునే అవకాశం కలిగింది. పరస్పరం సాయం చేసుకోడానికి, రెండు నెలలకోసారి ఇలా కలవాలని నిర్ణయించుకున్నారు.

## నిర్వాహకులకోసం కార్యక్రమం – సూరత్



డిసెంబర్ 12, 2010 న , జోనల్ లెవల్లో నిర్వాహకుల కోసం సూరత్ కేంద్రం ఒక కార్యక్రమం నిర్వహించింది. ఇళ్ళళ్ళో కలవడం, ఓపెన్ హౌస్ నిర్వహించడం, వి.బి.యస్.ఇ, వ్యాస రచన పోటీలు, చిన్న కేంద్రాలను వృద్ధిపరచడం .. ఇలాంటి విషయాలపై చర్చించి, సందేహ నివృత్తి చేసుకోవడమే ఈ కార్యక్రమ ఉద్దేశం. దక్షిణజోన్ నుండి సుమారు 84 మంది నిర్వాహకులు ఇందులో పాల్గొన్నారు.

సో. హిరేన్ షా జోనల్ ఇంచార్జ్ తమ స్వాగతోపన్యాసం చేశారు. సో. సురేష్ రాజగోపాలన్, సో. సురేంద్ర అగర్వాల్, సోదరి సౌమ్య రాజగోపాలన్, సోదరి విభా రాథోడ్ మరియు సో. విలాస్ భోండె ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.

## మూఢనమ్మకాలు మరియు ఆధ్యాత్మికాభివృద్ధి పై చర్చ – జైపూర్ (ఆం.ప్ర)

అక్టోబర్ 31, 2010 న జైపూర్ అభ్యాసీలు " మూఢనమ్మకాలు, ఆధ్యాత్మికాభివృద్ధి" పై చర్చించారు. అనాది నుండి మన నమ్మకాలు, సాంప్రదాయాల ఆధారంగా మనకేర్పడే పరిస్థితులు, అలాంటి సంక్షోభం నుండి గురుదేవుని సాయంతో ఎలా బయటపడగలం అని చర్చించారు. అదెలా సాధ్యం అని కొంతమంది క్రొత్త అభ్యాసీలు ఆశ్చర్యపడ్డారు కూడా. గురుదేవుని ముందు హృదయాన్ని తెరచి ఉంచాలి అంతే, అందుకు నిరంతర సాధన, గురుదేవునిపై విశ్వాసము ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఆ తర్వాత ' విస్పర్స్ ఫ్రం ది బ్రైటర్ వరల్డ్ ' మరియు సంస్థ ప్రచురించే ఇతర పుస్తకాలపై చర్చ జరిగింది. మొత్తం చర్చ జరుగుతున్నంత సేపు గురుదేవుని ప్రేమ, సహాయం అందరూ అనుభూతి చెందారు.

## ఆధ్యాత్మిక రిట్రీట్ – అహ్మదాబాద్

దీపావళి సెలవుల్లో ఆరు రోజుల ఆధ్యాత్మిక రిట్రీట్ అహ్మదాబాద్ కేంద్రంలో నిర్వహించబడింది. గుజరాత్ నలుమూలల నుండి, సుమారు నూట ఇరపై మంది అభ్యాసీలు, ఆశ్రమంలోనే ఉండి, ఈ సదవకాశాన్ని వినియోగించుకున్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా రెండు సత్సంగ్ లతో బాటు, యోగా, డి.వి.డిల ప్రదర్శన, వ్యక్తిగత సిట్టింగులు, గోల్డెన్ సైలెన్స్ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి. వచ్చినవాళ్ళు స్వచ్ఛంద సేవలో కూడా పాల్గొన్నారు. సాధన గురించి సందేహ నివృత్తి, ప్రశ్న–జవాబులు కార్యక్రమం సో. సురేష్ రాజగోపాలన్ గారిచే నిర్వహించబడింది. వి.బి.యస్.ఇ పై సో. ధర్మేష్, సోదరి కస్తూరి వివరించారు. కొంతమంది సహజమార్గంలోకి ప్రవేశ సిట్టింగ్స్ కూడా ఇవ్వడం జరిగింది.

## పబ్లికేషన్ టీం వర్క్ షాప్ – కర్ణాటక (దక్షిణ)



మన ప్రచురణలన్నీ అభ్యాసీలందరికీ చేరాలి అనే ఉద్దేశంతో, రెండు రోజులు, అక్కడే ఉండే పద్ధతిలో ఒక వర్క్ షాప్ డిసెంబర్ 18, 19 తేదీలలో మైసూర్ ఆశ్రమం నందు, నిర్వహించబడింది. మిషన్ పుస్తకాలు సకాలంలో అందరికీ చేరేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఇందులో చర్చించారు. దక్షిణ కర్ణాటకకు చెందిన వివిధ సెంటర్ల వాలంటీర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పదిహేను సెంటర్ల నుండి దాదాపు యాభై నాలుగు మంది అభ్యాసులు వచ్చారు. పుస్తకాలు అమ్మడం, పద్దులు, నిల్వలు చూడడం, చందాలు వసూలు చేసి, అప్పజెప్పడం, పుస్తకాలు సకాలంలో అందేలా చూడడం – వీటన్నింటినీ సవివరంగా తెలియచెప్పడమే ఈ కార్యక్రమపు ఉద్దేశ్యం.

మిగిలిన కేంద్రాలలో ప్రచురణ విభాగంలో పనిచేసే వారికి ఉత్సాహం, ఉత్తేజం కలిగించడానికి, ఆ విభాగం సక్రమంగా పనిచేయడానికి ఒక కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం కూడా జరిగింది.

## వడోదర, గుజరాత్



అక్టోబర్ 24 న, వడోదరలో ఒక ఓపెన్ హౌస్ నిర్వహించబడింది. అభ్యాసీ వాలంటీర్ల సహాయంతో సుమారు 1500 ఆహ్వానాలు ఓ.యన్.జి.సి కాలనీలో పంచబడ్డాయి. ఆదివారం ఉదయం 7. 30 ని.కి సత్సంగ్ తో కార్యక్రమం మొదలైంది. ఉదయం పది గం.ల నుండి ఆహ్వానితులు రావడం ప్రారంభమైంది. ముందుగా సమతుల్య జీవనం ఆధారంగా ఆధ్యాత్మికత ఎందుకు ? అనేది కార్యక్రమంలో ప్రధమాంశం. సో. కమలేష్ పటేల్ సహజమార్గం గురించి వివరించారు. ప్రతి ఒక్కరు ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగస్వాములు కావాలని ఆయన వివరించారు. ఆహ్వానితులందరూ వక్తలు చెప్పినవి ఎంతో శ్రద్ధగా విన్నారు. 'టీ' సమయంలో, సహజమార్గంలో చేరడానికి ఉత్సాహం చూపించిన వారి ప్రశ్నలకు, ప్రశిక్షకులు సమాధానాలు ఇచ్చారు. మన ఆశ్రమ రూట్ మ్యాప్ మరియు ప్రశిక్షకుల వివరాలు వారికి అందచేసారు. వచ్చిన 170 మందిలో 80 మంది సహజమార్గం పట్ల ఆసక్తి చూపించారు. చాలా మంది సిట్టింగ్స్ తీసుకున్నారు.

# పూర్తిరోజు కార్యక్రమాలు

## చిన్నవల్లీకులం ఆశ్రమం – విరుద్ధనగర్ –తమిళనాడు

2010 ,అక్టోబర్ 10 వ తేదీన పూర్తిరోజు కార్యక్రమం విరుద్ధనగర్ లోని చిన్నవల్లీకులం ఆశ్రమంలో జరిగింది. విరుద్ధనగర్, కోవిల్ పట్టి, కరియాపట్టికి చెందిన 44 మంది అభ్యాసీలు అందులో పాల్గొన్నారు. ఉదయం సత్సంగ్ అయ్యాక, గురుదేవులు ఇచ్చిన " శీల నిర్మాణం " , " నీతి – నైతికత " వీడియో చూపించారు. అభ్యాసీలందరూ చర్చలలోను, ప్రశ్న- జవాబు కార్యక్రమంలోను ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మదురై ఆశ్రమం – తమిళనాడు



అక్టోబర్ 31వ తేదీన మదురై నుంచి సుమారు 500 మంది అభ్యాసీలు ఇందులో పాల్గొన్నారు. సో. పలనియప్పన్ ఆహ్వాన ప్రసంగం చేసారు. మనందరము గురుదేవుల ప్రసంగాలు విని, వాటిని హృదయంలో నింపుకుని, ఇక్కడ ఉండే ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆనందించాలని వివరించారు. సో. బి.శకుంతల – సహజమార్గం యొక్క ఆధారం గురించి, సోదరి యస్. పలణియమ్మాల్ – సాధన గురించి, సోదరి. ఎ.జి.తంగం – జీవితంలో దశనియమాల పాత్ర గురించి, సోదరి లతా శివరామన్ – ఆధ్యాత్మిక మార్పులు గురించి ప్రసంగించారు. అక్టోబర్ 9వ తేదీన 'అల్టిమేట్ క్యారెక్టర్' అనే అంశంపై మనపాక్కంలో మాస్టర్ గారు ఇచ్చిన ప్రసంగాన్ని సో. పి.పలనియప్పన్ వివరించారు. సాయంత్రపు సత్సంగ్ తో కార్యక్రమం ముగిసింది.

మదురై ఆశ్రమంలో 'పఠన స్థలము'ను ప్రారంభించినపుడు, నవంబర్ 14 న, జోనల్ ఇంచార్జ్ సో. టి.వి. విశ్వనాథరావు గారు ప్రసంగించారు. ఆదివారం సత్సంగ్ అనంతరం ఆయన 'శీల నిర్మాణం' గురించి ప్రసంగించారు. సుమారు 500 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. గురుదేవుల ప్రాణాహుతి ప్రసారం మన ప్రవర్తనపై ఎలాంటి ప్రభావాన్ని కలిగిస్తుంది, మనం ఆధ్యాత్మిక మానవులుగా ఏవిధంగా జీవించాలో వివరించారు. W.H.Q వారు ఇచ్చిన G.I షీట్లతో 'పఠన స్థలము' నిర్మించారు. ఇది బాలల దినోత్సవం నాడు జరిపారు కనుక, కొన్ని పిల్లల కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఆనందంగాను, బాధ్యతతోనూ సుమారు డెభ్బై మంది పిల్లలు వారి తల్లిదండ్రులు ఇందులో పాల్గొన్నారు.

## హార్డోయి – ఉత్తరప్రదేశ్

డిసెంబర్ 5, 2010 న, హార్డోయ్ కేంద్రంలో సామూహిక చర్చా కార్యక్రమం నిర్వహించారు. సో. సంజయ్ నిర్వహించిన ఈ చర్చలో చాలామంది అభ్యాసీలు పాల్గొన్నారు . కార్యక్రమంలో పాల్గొన్నవారందరినీ చిన్న చిన్న గ్రూపులుగా విభజించారు. "అభ్యాసీ యొక్క ఆధ్యాత్మికోన్నతి" అనే అంశం పై వారు చర్చించారు. చర్చించిన విషయాలను సభ్యులందరూ వ్రాసుకున్నారు. ప్రతి గ్రూపు నుండి ఒకరు వచ్చి వారు చర్చించిన విషయాలు, వాటి సారాంశం గురించి మాట్లాడారు. గురుదేవునిపై కృతజ్ఞత, తమలో సౌభ్రాతృత్వం కలిగించిన ఈ చర్చ హృదయాలను స్పందింపచేసిందని సో. సంజయ్ తన ముగింపు వ్యాఖ్యానంలో చెప్పి, పాల్గొన్నవారికి కృతజ్ఞతలు తెలియచేసారు.

## రామనాథపురం

నవంబర్ 21 వ తేదీన, దాదాపు 90 మంది అభ్యాసీలు ఇక్కడ జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. శివగంగై, మనమాదురై, పరమాకుడి, రామనాథపురం, మదురై కేంద్రాల నుండి వచ్చిన అభ్యాసీలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. "సహజమార్గాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేకపోతే, దానిని సరిగ్గా సాధన చేయలేము." అనే గురుదేవుల సందేశంతో కార్యక్రమం ప్రారంభమైంది. 'ధ్యానం అంటే ఏమిటి? ధ్యానం ప్రాముఖ్యత ఏమిటి? సహజమార్గ ధ్యానం, ధ్యానం వలన కలిగే లాభాలు......" వంటి అంశాలను ఈ కార్యక్రమంలో చర్చించారు.

## శివగంగై

ఈ కేంద్రం 28, నవంబరు న ఒక కార్యక్రమం నిర్వహించింది. దీనిలో 90 మంది అభ్యాసులు శివగంగై, మనమాదురై, పరమకుడి, రామనాథపురం, మదురై కేంద్రాల నుండి అభ్యాసులు పాల్గొన్నారు. "సహజ మార్గం సరిగ్గా అర్థం చేసుకోకపోతే సహజ మార్గ సాధనను సరిగ్గా చెయ్యలేం" అని మాస్టర్ అన్నదాన్ని ఆధారంగా చేసుకుని, "ధ్యానం అంటే ఏమిటి?", "ధ్యానం యొక్క ప్రాముఖ్యత", "సహజ మార్గ ధ్యానం", "ధ్యానం వల్ల లాభాలు" అన్న విషయాలను చర్చించారు.


శివగంగై


విరుద్ధనగం


హార్డోయి





## తిరుప్పూర్ లో పూర్తిరోజు

తిరుప్పూర్ లోని D J పార్కులో డిసెంబర్ 12 వ తేదీన పూర్తిరోజు కార్యక్రమం జరిగింది. ఆసియా సెమినార్ లో గురుదేవుని ప్రసంగం 'చెయ్యి లేదా మరణించు' నుంచి కొన్ని అంశాలను సత్సంగ్ అనంతరం సో.విశ్వనాధరావు గారు వివరించారు

'సౌశీల్యాన్ని పెంపొందించుకోవడం' అనే అంశంపై సో. ఆర్. సుందరం గారు పరిచయ ప్రసంగం చేసారు. సౌశీల్యనిర్మాణంలోని మౌలికాంశాలను వక్తలు వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారందరూ ఈ కార్యక్రమం తమకు ఎంతో లాభించిందని తెలియచేసారు.

## బాన్సువాడ, నిజామాబాద్ లో విద్యార్థులనుద్దేశిస్తూ ప్రసంగాలు

డిసెంబర్ 11 వ తేదీన, బాన్సువాడ, నిజామాబాద్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులనుద్దేశించి – 'ఆధ్యాత్మికత – విలువలు' అనే విషయంపై ఒక ప్రసంగం ఇవ్వబడింది. కలిసి ఉండడం వలన కలిగే ప్రయోజనాలను పిల్లలాడుకునే ఆటల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ఒకటవ క్లాసు నుండి తొమ్మిదో క్లాసు వరకు సుమారు నాలుగు వందల మంది విద్యార్థులు, పదహారు మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాన్సువాడలోని సాయికీర్తి జూనియర్ కళాశాల వారు కూడా మన మిషన్ వారిని ప్రసంగించాలని ఆహ్వానించారు. అందులో వంద మంది విద్యార్థులు, ఇరపై మంది అధ్యాపకులు పాల్గొన్నారు. సమతుల్య జీవనం ఆవశ్యకత, మానవ విలువలు, ఆధ్యాత్మికతలను చిన్న చిన్న ప్రయోగాల ద్వారా పిల్లలకు అర్థమయ్యేలా చెప్పడం జరిగింది.

## సహజమార్గ సైనికులు – కర్నాటక (దక్షిణ)

'సహజమార్గ సైనికులు' అనే అంశంపై నవంబర్ 13, 14 వ తేదీలలో తమిళనాడులోని నాట్రంపల్లి ఆశ్రమంలో జరిగింది. ఈ కార్యక్రమానికి దక్షిణ కర్నాటక నుండి 47 మంది హాజరయ్యారు.

'ఆధ్యాత్మిక సైనికులు' – అని గురుదేవులు, ఏప్రిల్ 2004 లో బెంగుళూరులో ఇచ్చిన ప్రసంగమే ఈ కార్యక్రమానికి స్ఫూర్తి. అందులో మాస్టర్ గారు " సిద్దంగా ఉండండి, ఇది చాలా కఠినంగా ఉండబోతోంది, మనకు ఆధ్యాత్మిక సైనికులు కావాలి. ఇక్కడ మనము సంస్కారాలను హతమారుస్తాము, మన చెడు అలవాట్లను, నెగిటివ్ ఆలోచనలను హతమారుస్తాము. తద్వారా మనము దైవస్వరూపులుగా తయారవుతాము." అని మాస్టర్ అన్నారు.

సంస్థకి సహాయకులను తయారుచేసి, వారిలో ఉత్తేజం నింపి, వారు సహజమార్గ సైనికులుగా సేవ చేయడానికి దోహదపడడమే ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం.

సహజమార్గ జీవన విధానంలో ఎలా జీవించాలి, ఒక ఉదాహరణగా ఎలా ఉండాలి, ఒక సహాయకుడు శక్తివంతంగా ఫలితాలు రాబట్టుకునేవాడిగా ఎలా ఉండాలి, అభ్యాసీ వ్యక్తిత్వం ఎలా ఉండాలి, సాధన ఫలప్రదం కావాలంటే ఎలా? వంటి ఐదు అంశాలు ఇందులో చర్చించారు.

గొప్ప లక్షణాలు గల అభ్యాసీ ఎలా ఉంటాడో వ్రాయమని అభ్యాసీలను అడిగినప్పుడు, సహజమర్గ పద్ధతి సౌమ్యంగా ఉన్నప్పటికీ, పరిపూర్ణతను సాధించడం ఎంతో కష్టమనీ, దానికి ఎంతో ధృడనిశ్చయం, దీక్ష కావాలని అభ్యాసులు అభిప్రాయపడ్డారు.

## అభ్యాసీలకు వర్క్ షాప్ – మంగుళూరు

అక్టోబర్ 17 వ తేదీన, సో. మోహన్ దాస్ గారి ఆధ్వర్యంలో 32 మంది అభ్యాసీలకు ఒక వర్క్ షాప్ నిర్వహించారు. "నా గురుదేవులు, నా పద్ధతి, నా సంస్థ " అనే అంశంపై ఇందులో చర్చ జరిగింది. 'జీవితంలో గురుదేవుని ప్రాముఖ్యత' అనే డి.వి.డి ప్రదర్శించారు. 'సహజమార్గ మాస్టర్లు' అనే అంశం పై చక్కని ప్రెజెంటేషన్ తో పాటు, మానవాళిని ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు తీసుకెళ్ళడంలో వారి పాత్ర గురించి ప్రసంగించారు. తరువాత 'నా పద్ధతి' అనే అంశంపై చర్చించారు. మన సాధనలోని ముఖ్యాంశాలు వివరించబడ్డాయి. ' స్వచ్ఛంద సేవ' యొక్క ఔచిత్యాన్ని నొక్కివక్కాణించారు. ' గురువు, శిష్యుడు' అనే డి.వి.డి ప్రదర్శించాక, అనేక విషయాలపై సామూహిక చర్చలు జరిగాయి. శీల నిర్మాణం యొక్క అవసరాన్ని వివరిస్తూ, సో. మోహన్ దాస్ గారు, తన బాహ్య ప్రవర్తనని సరిదిద్దుకోవలసిన బాధ్యత అభ్యాసిపైనే ఉందని అన్నారు.

ముగింపు మాటల్లో సో. రాధాకృష్ణ మాట్లాడుతూ, మన మూడు 'M' లను సరిగ్గా అర్థం చేసుకోడానికి, మన నుండి గురుదేవులు ఆశించినంతగా సాధన చేయడానికి, అత్యంత త్వరితంగా మానవ జీవన గమ్యాన్ని చేరడానికి ఈ వర్క్ షాప్ ఎంతగానో ఉపయోగపడిందని వివరించారు.



# కాంతి కేంద్రాలు

## కరీంనగర్ ఆశ్రమం






ఆంధ్ర ప్రదేశ్ లోని కరీంనగర్ జిల్లా ముఖ్యకేంద్రం కరీంనగర్. మన రాష్ట్రంలో ఉన్న చాలా పాత ఆశ్రమాలలో కరీంనగర్ ఒకటి. ఈ పట్టణంలో రెండు ఆశ్రమాలున్నాయి. పాత ఆశ్రమం పట్టణంలోని మంకమ్మ తోటలో ఉంది. క్రొత్తది హైదరాబాద్ వచ్చే దారి, NH 7లో ఊరికి 15 కి.మీ.ల దూరంలో ఉంది. 1975 వ సం.లో కరీంనగర్ లో సహజమార్గం వెలుగుచూసింది. ప్రారంభంలో సో. యన్.యస్. రాజు గారి ఇంట్లో సత్సంగాలు జరిగేవి. 1979 జులై 4 వ తేదీన పూజ్య బాబూజీ ఒక ధ్యాన మందిరం నెలకొల్పడానికి అనుమతిచ్చారు.




## మంకమ్మతోటలో ఆశ్రమం

1980 వ సం.లో వెయ్యి గజాల స్థలం కొన్నారు. 1987 లో ఆశ్రమం కట్టడానికి గురుదేవులు అనుమతించారు. 1990నాటికి ఆశ్రమ నిర్మాణం పూర్తయ్యింది.

1991, అక్టోబర్ 9 న గురుదేవులు ఆశ్రమాన్ని ప్రారంభిచారు. తొమ్మిది కుంట్ల భూమిలో కట్టిన R.C.C బిల్డింగ్ ఇది. ఇందులో 50 x 70 అడుగుల ధ్యానమందిరం, వంటగది, టాయ్ లెట్లు, ఐదువందల పుస్తకాలు, ఆడియో, వీడియో సి.డిలు, డి.వి.డి.లు కలిగిన గ్రంథాలయము, సౌకర్యవంతమైన గురుదేవుల విడిది... ఉన్నాయి.



## పార్థసారథి నగర్ ఆశ్రమం

చుట్టూ అభ్యాసీల గృహ సముదాయం కలిగిన ఈ ఆశ్రమం, ఏప్రిల్ 5, 2004 వ సం.లో గురుదేవులచే ప్రారంభించబడింది. మొత్తం 16.5 ఎకరాలలో, 4.5 ఎకరాలు ఆశ్రమం కొరకు కేటాయించారు.



అభ్యాసీలు, 70 మంది పిల్లలు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారు. " ఇక్కడకు వచ్చి ధ్యానం చేసుకోడానికి గల ఆవశ్యకతను మీరు అర్థం చేసుకున్నారనుకుంటాను. నిర్మలీకరణ ద్వారా అందులోని స్థూల్యాన్నిఇందులో మూడు వందల మంది కూర్చోగలిగిన 50 x 60 చదరపు అడుగుల ధ్యాన మందిరం, వంటిల్లు, భోజనాల హాలు, గ్రంధాలయం, టాయ్ లెట్లు ఉన్నాయి. ఇక్కడ గురుదేవుల విడిదితో పాటు వారితో విచ్చేసే అతిధులకూ విడిది ఏర్పాటుచేయడం జరిగింది.

ఈ ఆశ్రమం ప్రారంభించినపుడు గురుదేవులు ఇచ్చిన సందేశంలో " మనకి మనింట్లోనే వైకుంఠం కావాలి. నువ్వు నీ హృదయాన్ని ఎంత గొప్పగా చూసుకోవాలంటే, నీవు వైకుంఠానికి వెళ్ళడం కాకుండా, వైకుంఠమే నీ ఇంటికి వచ్చేలా చేసుకోవాలి. అప్పుడు నీ ఇంట్లో వైకుంఠం ఉంటుంది. అయితే అది నీ హృదయం మీద ఆధారపడి ఉంటుంది. అటువంటి హృదయాన్ని పెంపొందించుకోవాలంటే నీవు ఇలాంటి చోటుకు రావాలి " అన్నారు.

గురుదేవులు అనేక సార్లు, మార్చి 1987, ఫిబ్రవరి1989, అక్టోబర్1991, డిసెంబర్ 1994, అక్టోబర్1997, ఫిబ్రవరి 2002, ఈ మధ్యకాలంలో ఏప్రిల్ 2004లో కరీంనగర్లో పర్యటించారు. కరీంనగర్ అంటే తన హృదయానికి ఎంతో దగ్గరి నగర్ (కరీబ్ నగర్) అని మాస్టర్ అన్నారు. కరీంనగర్ లో మాస్టర్ గారు ఎన్నోసార్లు ప్రసంగించారు. వారు తన ప్రసంగాలలో మధ్య మధ్య అభ్యాసుల కోసం తెలుగులో మాట్లాడేవారు.

ఇక్కడ నెలలో రెండు పూర్తి రోజు కార్యక్రమాలు నిర్వహిస్తారు. నెలలో రెండవ శనివారం నాడు పార్థసారథి నగర్ ఆశ్రమంలో, రెండవ ఆదివారం మంకమ్మతోట ఆశ్రమంలోను నిర్వహిస్తారు. సుమారు 250 మంది తొలగించుకుని, తద్వార మీ హృదయం వృద్ధి పరచుకుని నా మాస్టర్ గారు ఎప్పటికీ అందులో జీవించే విధంగా దానిని తయారుచేసుకోవాలని ఆశిస్తాను" అన్న మాస్టర్ గారి సందేశానికనుగుణంగా ఇక్కడి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**
© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.